మౌలికవసతులు కల్పించాలి

- వనపర్తి కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్
- ఖిల్లా మండలంలోని పోలింగ్ కేంద్రాల పరిశీలన

ఖిల్లాఘణపురం, మార్చి 21: మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులకు సూచించారు. గురువారం ఆయన మండలంలోని ముందరితండా, వెనకితండా, మామిడిమాడ, సల్కలాపూర్, అప్పారెడ్డిపల్లి, మల్కిమియాన్‌పల్లి, బోడుగట్టు తండా, రోడ్డుమీది తండాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా పోలింగ్ కేంద్రాల్లోని ఓటర్ల జాబితాను పరిశీలించారు. జాబితాలో 85 ఏండ్లు దాటిన వారు, దివ్యాంగుల పేర్లను మార్కింగ్ చేయాలని బీఎల్వోలను ఆదేశించారు. పోలింగ్ స్టేషన్లలో లైట్లు, ఫ్యాన్లు, మరుగుదొడ్లు, ర్యాంపు, బెంచీలు, తాగునీరు ఉండేవిధంగా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలకు విద్యార్థులు వందశాతం హాజరయ్యేలా చూడాలని, బడి బయట పిల్లలు ఎవ్వరూ ఉండకూడదని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. మామిడిమాడ, వెనకితండా, ముందరితండా పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు, విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. వెనకితండా అంగన్‌వాడీ కేంద్రంలోని స్టాక్ రిజిస్టర్, పోషికాహారాన్ని పరిశీలించారు. అలాగే గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట తాసీల్దార్ ఆర్.పాండు, ఎంపీడీవో టి.వెంకటాచారి తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీ విద్యార్థులతోము చ్చటిస్తున్నకలె క్టర్ తేజస్ నందలాల్ పవార్

నర్సరీలోమొ క్కలనుప రిశీలిస్తున్నకలె క్టర్ తేజస్ నందలాల్ పవార్

మొక్కలను సిద్ధంగా ఉంచాలి

పెద్దమందడి, మార్చి 21: వచ్చే హరితహారంలో మొక్కలు నాటేందుకు నర్సరీల్లో మొక్కలు సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్లి కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులకు సూచించారు. గురువారం మండలంలోని జంగమాయిపల్లిలోని అటవీశాఖ నర్సరీని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవిలో మొక్కలు ఎండిపోకుండా సంరక్షించాలన్నారు. పండ్ల మొక్కల పెంపకంపై దృష్టి పెట్టాలన్నారు. ఈ సందర్భంగా నర్సరీలో పనిచేస్తున్న ఉపాధిహామీ కూలీలతో మాట్లాడారు. పిల్లలు పాఠశాలకు వెళ్తున్నారా లేదా అని ఆరా తీశారు. రోజు కూలి పెంచాలని కూలీలు కలెక్టర్‌ను కోరారు. అందుకు ఆయన స్పందిస్తూ ఉపాధి కూలి పెరిగేవిధంగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని తెలిపారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

గోపాల్‌పేట, మార్చి 21 : మండలంలోని తాడిపర్తి, చెన్నూరు, బుద్దారం, పొల్కెపహాడ్, గోపాల్‌పేట, ఏదుట్ల గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను గురువారం అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ పరిశీలించారు. ఓటు హక్కు వినియోగించుకునేందుకు వచ్చే వారికి పోలింగ్ కేంద్రాల్లో అసౌకర్యం కలుగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఆర్ఐ యాదగిరి, ఎంపీవో హుస్సేనప్ప ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, పి ఎల్‌వోలు ఉన్నారు.

తాడిపర్తిలో పోలింగ్ కేంద్రాన్నిప రిశీలిస్తున్న అదనపుకలె క్టర్ సంచిత్ గంగ్వార్

అంజన్నను దర్శించుకొన్న మాజీమంత్రి

ఆంజనేయస్వామినిద ర్శించుకొంటున్నమా జీమ ంత్రిని రంజన్‌రెడ్డి

ఇటిక్యాల, మార్చి 21: బీచుపల్లి క్షేత్రంలో వెలిసిన అంజన్నను వ్యవసాయ శాఖ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గురువారం దర్శించుకొన్నారు. ఈ సందర్భంగా వాల్మీకి పూజారులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ఈవో రామన్‌గౌడ్ స్వామి వారి ప్రసాదాలను అందజేశారు. మాజీ మంత్రి వెంట వాకిటిశ్రీధర్, గట్టుయాదవ్, కంచెరవి, లక్ష్మీనారాయణ, తిరుమల్ నాగన్న, బండారుకృష్ణ తదితరులు ఉన్నారు.

పట్టణాభివృద్ధి కోసం పరితపించిన 'కమ్మెట'

- మాజీ ఎమ్మెల్యేలు చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

లక్ష్మారెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యేలు చిట్టెం, ఆల

అమరచింత, మార్చి 21: పట్టణ అభివృద్ధి కోసం దివంగత కమ్మెట లక్ష్మారెడ్డి ఎంతో పరితపించాడని అందుకుగాను బస్టాండ్ నిర్మాణం కోసం ఆర్టీసీకి రెండు ఎకరాల భూమిని ఉచితంగా అందజేశారని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం అమరచింత పట్టణంలో నిర్వహించిన కమ్మెట లక్ష్మారెడ్డి దశదిన కర్మ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి లక్ష్మారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో అమరచింత ఎత్తిపోతల సంఘం మాజీ అధ్యక్షురాలు కమ్మెట సౌజన్యమ్మ కుటుంబ సభ్యులు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

జోగుళాంబ హుండీ ఆదాయం రూ.45.18 లక్షలు

అలంపూర్, మార్చి 21: పట్టణంలోని జోగుళాంబ, బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాల హుండీ ఆదాయం రూ.45,18,974వచ్చినట్లు ఈవోపురేందర్‌కుమార్ తెలిపారు. గురువారం ఆలయంలో నిర్వహించిన హుండీ లెక్కింపు కార్యక్రమానికి దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరమ్మ హాజరయ్యారు. జోగుళాంబ ఆలయం హుండీ ఆదాయం రూ.38,75,701 కాగా, బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయం హుండీ ఆదాయం రూ.5,81,150 కాగా, అన్నదాన సత్రం హుండీ ఆదాయం రూ.62,123 వచ్చింది. ఇదిలా ఉండగా విదేశీ కరెన్సీ 47గ్రాముల మిశ్రమ బంగారం, 397,38 గ్రాములు మిశ్రమ వెండి లభించిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చిన్నకృష్ణయ్యనాయుడు, సిబ్బంది, ధర్మకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

మృతుడి భార్యకున గదుఅం దజేస్తున్న జెడ్పీవైస్ చైర్మన్, ఎంపీపీ

కొత్తకోట, మార్చి 21: మండలంలోని అప్పరాల బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు నర్సింహగౌడ్ ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి రూ. 25వేల ఆర్థిక సాయం చేశారు. గురువారం జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, ఎంపీపీ గుంతమౌనిక, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి బాధిత కుటుంబానికి నగదు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు బాలమణెమ్మ, ప్రశాంత్, భీంరెడ్డి, నరోత్తంరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, శంకర్, తిరుపతయ్యగౌడ్, రాములుగౌడ్, గోవిందు, నర్సింహ, కావలి అశోక్ తదితరులు ఉన్నారు.

బార్ అసోసియేషన్ పదవులు ఏకగ్రీవం

వనపర్తి టౌన్, మార్చి 21: జిల్లా బార్ అసోసియేషన్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ గురువారం ముగియడంతో స్క్రూటినీ అనంతరం పలు పదవులు ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారులు ఉత్తరయ్య, సహాయ అధికారి ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఉపాధ్యక్ష పదవికి ఇద్దరు మాత్రమే నామినేషన్ దాఖలు చేయడంతో డేగల కృష్ణయ్య, బ్రహ్మాయ్యచారి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. అలాగే సంయుక్త కార్యదర్శిగా పి.శంకర్, కోశాధికారిగా ఎం.ఆంజనేయులు, సాంస్కృతిక, క్రీడల కార్యదర్శిగా రాంధూళి, కార్యవర్గ సభ్యులుగా ఎన్.రాజు, షేక్ రియాజ్ అహ్మద్, బద్రినాథ్, తిరుపతయ్య, వ్యాన్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. కాగా అధ్యక్ష , కార్యదర్శి పదవులకు నామినేషన్లు దాఖలయ్యాయని ఈ నెల 22న ఉపసంహరణ, 28న ఎన్నికలు నిర్వహించి అదే రోజు ఫలితాలు వెల్లడిస్తామని తెలిపారు.

అధిక దిగుబడి సాధించిన రైతుకు సన్మానం

రైతు జయన్నను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు

ఉండవెల్లి, మార్చి 21: మండల కేంద్రానికి చెందిన రైతు జయన్న రబీ సీజన్‌లో మూడు ఎకరాల్లో మొక్కజొన్న(ప్రబాత్ సీడ్ రకం) పంటను సాగు చేశాడు. ఒక ఎకరం పంట దిగుబడి 35క్వింటాళ్లు రావడంతో స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రబాత్ సీడ్ అధికారులు రైతు జయన్నను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రాజశేఖర్, రైతులు శ్రీరామ్‌రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ప్రబాత్ సీడ్స్ అధికారులు పాండురంగారెడ్డి, కృష్ణుడు, వెంకటేశ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, GOUNI KARTHIK REDDY S/o GOUNI GOPAL REDDY, R/o H.No.3-33, Ramakrishnapur (V), Kothakota (M), Wanaparthy (Dist), T.S. hereby state that i have changed my name from GOUNI KARTHIK REDDY (Old name) to MULAMALLA KARTHIK REDDY (New name) S/o MULAMALLA GOPAL REDDY for all future records purpose.

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములలో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

- జోగుళాంబ గద్వాల కలెక్టర్ సంతోష్

గద్వాల , మార్చి 21 : వేసవిని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సంతోష్ అధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్ అపూర్వచౌహాన్‌తో కలిసి ఆయన వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటి పరిధిలోని గ్రామాల్లో తాగునీటి సమస్యలు ముందస్తుగా బోరుబావులు,హ్యాండ్ పంపులు, పైప్‌లైన్, మోటార్ మరమ్మతులు పూర్తి చేయించాలన్నారు. ఇందుకు అవసరమయ్యే నిధులను గ్రామపంచాయతీల నుంచి వినియోగించుకోవాలని సూచించారు. నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో మిషన్‌భగీరథ ఈఈ శ్రీధర్ రెడ్డి, గ్రిడ్ ఈఈ భీమేశ్వర్ రావు, జిల్లా పరిషత్ సీఈవో కాంతమ్మ,ఇన్‌చార్జ్ డీపీవో వెంకట్ రెడ్డి, ఎంపీడీవోలు, ఎంపీవోలు పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాలు తనిఖీ చేసిన కలెక్టర్, ఆర్‌జేడీ

గద్వాల/గద్వాలటౌన్, మార్చి 21: జిల్లా వ్యాప్తంగా 41 కేంద్రాల్లో పదోతరగతి పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. గురువారం ఇంగ్లీష్ పరీక్ష 7,212మంది విద్యార్థులు రాయాల్సి ఉండగా 7,181 మంది విద్యార్థులు హాజరైనట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. జిల్లా కేంద్రంలోని పరీక్షా కేంద్రాలను కలెక్టర్ బీఎం సంతోష్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇతర సౌకర్యాల ఏర్పాట్లను పరిశీలించారు. ప్రతి విద్యార్థిని తనిఖీ చేశాకే సెంటర్‌లోకి అనుమతించాలన్నారు. మాస్ కాపీయింగ్ జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎలాంటి పొర పాట్లకు తావు లేకుండా పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చూడాలన్నారు. అలాగే ఆర్‌జేడీ విజయలక్ష్మి జిల్లాలోని పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. కలెక్టర్ వెంట మండల విద్యాధికారి శ్రీనివాసులు, చీఫ్ ఎగ్జామినర్ స్వామి ఉన్నారు.

అధికారులతో మాట్లాడుతున్నకలె క్టర్ సంతోష్

చేపల పెంపకంపై అవగాహన

పెబ్బేరు, మార్చి 21: క్షేత్రస్థాయిలో మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలు, చేపల పెంపకంలో మెళకువలపై పెబ్బేరు మత్స్య కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. వారం రోజుల ఎన్ఎస్ఎస్ క్యాంపులో భాగంగా గురువారం శ్రీరంగాపురంలోని రంగసముద్రం రిజర్వాయర్‌ను విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మత్స్యకారులతో సమావేశమై పలు అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. కళాశాల అసోసియేట్ డీన్ నాగలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి దేవానంద్, సిబ్బంది శివశంకర్‌శెట్టి , విద్యార్థులు పాల్గొన్నారు.

రూ.1.30 కోట్ల ఆస్తిపన్ను వసూలు

అయిజ, మార్చి 21: మున్సిపాలిటీలో రూ.1.30 కోట్ల ఆస్తిపన్ను వసూలు చేశారు. 2023-24 ఏడాదికి గానూ రూ.1.76 కోట్ల ఆస్తిపన్ను వసూలు చేయాల్సి ఉండగా, ఇప్పటి వరకు రూ.1.30 కోట్లు వసూలు చేశామని, ఈనెల చివరి నాటికి రూ.45.81 లక్షలు వసూలు చేసేందుకు కార్యాచరణ రూపొందించినట్లు మున్సిపల్ మేనేజర్ రాజేశ్‌కుమార్ తెలిపారు. మున్సిపల్ కమిషనర్ సత్యబాబు పర్యవేక్షణలో రెవెన్యూ, బిల్ కలెక్టర్లు ఆస్తిపన్ను వసూలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈనెల చివరిలోగా ప్రజలు ఆస్తిపన్ను చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు. వందశాతం పన్ను వసూలుకు ప్రత్యేక డ్రైవ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

వనపర్తి టౌన్, మార్చి 21: ఎస్సీ అభ్యర్థులకు రెండు నెలల పాటు టీఆర్‌టీ (డీఎస్సీ)కి ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా షెడ్యుల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఎ.నుశిత గురువారం ప్రకటనలో తెలిపారు. ఉచిత శిక్షణకు డీఈడీ (టీటీసీ), బీఈడీ, టెట్‌లో ఉత్తీర్ణులై , డీఎస్సీ 2024 కు దరఖాస్తు చేసుకున్న వనపర్తి, నాగర్‌కర్నూల్ జిల్లాలకు చెందిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం రూ.3లక్షలకు మించకూడదని, ఉద్యోగం, ఇతర కోర్సులు అభ్యసిస్తున్న వారు గతంలో ఉచిత శిక్షణను పొందిన వారు అనర్హులని పేర్కొన్నారు. ఆసక్తిగల వారు ఈ నెల 26లోపు http/tsstudycircle.co.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

గోపాల్‌పేట, మార్చి 21 : రేవల్లి మండలం బండరావిపాకులలో తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగిన ఘటన చోటు చేసుకున్నది. పోలీసుల కథనం మేరకు గ్రామానికి చెందిన గంగనమోని వెంకటేశ్ ఇళ్లు నిర్మాణంలో ఉండగా, శానాయిపల్లిలో అద్దె ఇంట్లో ఉంటున్నాడు. బుధవారం గోపాల్‌పేట మండలం బుద్దారం గ్రామంలో బంధువుల ఇంటికి శుభకార్యానికి వెళ్లి రాత్రికి తిరిగి రాగా ఇంటి తాళం విరగ్గొట్టి తలుపులు తెరుచుకొని కనిపించాయి. దీంతో ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువాలో దాచుకున్న రూ. 20 వేలు చోరీ అయినట్లు గుర్తించాడు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసున మోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వరికోత మిషన్లకు నిప్పంటించిన దుండగులు

ధరూరు, మార్చి 21 : వ్యక్తిగత కక్షలతో రెండు వరికోత మిషన్లకు నిప్పంటించిన ఘటన మండలంలోని నాగర్‌దొడ్డిలో గురువారం చోటు చేసుకున్నది. గ్రామస్తుల కథనం మేరకు గ్రామానికి చెందిన దేవన్న, వీరేశ్‌లకు చెందిన వరికోత మిషన్లను సమీప పొలాల్లో నిలిపి ఉంచగా గ్రామానికి చెందిన కొందరు నిప్పంటించారన్నారు. గమనించిన స్థానికులు వెంటనే యజమానులకు తెలపడంతో వచ్చి మంటలు ఆర్పి వేశారు. బాధితులు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మొక్కలు ఎండకుండా చూడాలి

చిన్నంబావి, మార్చి 21: వేసవిలో మొక్కలు ఎండిపోకుండా వాటికి క్రమం తప్పకుండా నీరు పట్టాలని ఏపీవో ధనుంజయరాజు అన్నారు. గురువారం మండలంలోని చిన్నమారుర్ గ్రామంలో నర్సరీని, ఉపాధిహామీ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీలలో మొక్కల సంరక్షణలో జాగ్రత్తలు పాటించాలన్నారు. ఆయన వెంట ఫీల్డ్‌అసిస్టెంట్, టీఏ, ఉపాధిహామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

చిన్నంబావి, మార్చి 21: మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో హుస్సేన్ మియా, ముస్రత్‌భాను జ్ఞాపకార్థం స్థానిక నాయకుడు వెల్డింగ్ షాపు యజమాని సయ్యద్ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా గురువారం స్థానిక నాయకురాలు శ్రీలత ప్రారంభించారు. కార్యక్రమంలోబీచుపల్లియాదవ్, రంజిత్‌కుమార్, నంది పుల్లారెడ్డి, వడ్డెమాన్ బుచ్చన్న, మధు పాల్గొన్నారు.

మహిళల భద్రతకే టీ సేఫ్ యాప్

- జోగుళాంబ గద్వాల ఎస్పీ రితిరాజ్

గద్వాల అర్బన్, మార్చి 21 : మహిళలకు మెరుగైన భద్రత, వారి ప్రయాణ పర్యవేక్షణ కోసం పోలీసు శాఖ టి సేఫ్ యాప్ తీసుకొచ్చిందని ఎస్పీ రితిరాజ్ గురువారం ప్రకటనలో తెలిపారు. తెలంగాణ పోలీస్ ఉమెన్ సేఫ్టీ వింగ్ రూపొందించినట్లు తెలిపారు. ఈ యాప్‌ను మహిళలు డౌన్‌లోడ్ చేసుకొని మొబైల్ నెంబర్, ఇతర వివరాలు నమోదు చేస్తే ప్రతి 15 నిమిషాలకు సంబందిత నంబర్‌కు అలర్ట్ కాల్స్ వస్తాయన్నారు. దీని ద్వారా మీ సేఫ్టీ సమాచారం పోలీసు శాఖ తెలుసుకుని, ప్రమాద కరమైతే సహాయక చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

బెల్టు షాపులపై పోలీసుల దాడులు

గోపాల్‌పేట, మార్చి 21 : బెల్టు షాపులపై దాడులు నిర్వహించి మద్యం స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేసినట్లు ఎస్సై హరిప్రసాద్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు.. మండలంలోని ఏదుట్లలో కిరాణా షాపుల్లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారనే సమాచారంతో గురువారం సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి బాలరాజుకు చెందిన కిరాణ షాప్ నుంచి 14 లీటర్లు, కుమ్మరి లింగయ్య కిరాణం షాపు నుంచి 15 లీటర్లు, కటిక నాగోజీ కిరాణం షాపు నుంచి 11 లీటర్ల మద్యం, అదే విధంగా ఏదులలో సీతమ్మ గుడిసెలో 8 లీటర్ల సారా స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. అలాగే బుద్దారం గండి చెక్ పోస్టు వద్ద వాహనాల తనిఖీ నిర్వహించగా మారం రవి కుమార్‌రెడ్డి అనే వాహనదారుడి నుంచి రూ. 66 వేలు స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

వాహనాల తనిఖీ

గోపాల్‌పేట, మార్చి 21 : రేవల్లి మండల కేంద్రంలో గురువారం ఎస్సై తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఎలాంటి ఆధారాలు లేకుండా వాహనాల్లో రూ. 50 వేలకు మించి డబ్బు తీసుకువెళ్లరాదన్నారు. రూ. 50 వేలకు మించి తీసువెళ్తుంటే అందుకు సంబంధించిన రసీదులు, పత్రాలు వెంట ఉండాలని లేకుంటే డబ్బును సీజ్ చేస్తామని తెలిపారు.

చిన్నారులకు అన్నప్రాసన

మల్దకల్, మార్చి 21 : పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని బిజ్వారం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గర్భిణులకు సీమతం చేశారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు.

ప్రైవేట్ క్లినిక్ తనిఖీ

అయిజ రూరల్, మార్చి 21: మండలంలోని వెంకటాపురం స్టేజీలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ప్రైవేట్ ఉష క్లినిక్‌ను గురువారం డిప్యూటీ డీఎంహెస్‌వో సిద్ధప్ప, మాతా శిశు సంరక్షణ ప్రోగ్రాం అధికారిణి ప్రవంతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆర్ఎంపీ తిమ్మారెడ్డి ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా క్లినిక్‌ను నిర్వహిస్తున్నారని, గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలకు వైద్యం చేస్తూ యాంటిబయోటిక్ మందులను ఇస్తున్నాడని చెప్పారు. క్లినిక్‌లో ఫిజీషియన్, శాంపిల్స్, గర్భనిర్ధారణ కిట్స్‌ను గుర్తించామని తెలిపారు. దీంతో ప్రస్తుతం క్లినిక్‌ను తాత్కాలికంగా మూసివేస్తున్నామని చెప్పారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై విజయభాస్కర్ తెలిపారు. వారివెంట ఆరోగ్యశాఖ సిబ్బంది మధుసూదన్ రెడ్డి, నర్సయ్య, ఓబులేశ్వరయ్య ఉన్నారు.

క్లినిక్‌లో తనిఖీ చేస్తున్న వైద్యాధికారులు

మనసులోని భావాల కళాత్మకరూపం కవిత

వనపర్తి టౌన్, మార్చి 21: మనసులో మెదిలే భావాలను కళాత్మకంగా వర్ణించడమే కవిత అని సాహితీ కళావేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్‌గౌడ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రపంచ కవిత దినోత్సవాన్ని సాహితీ కళావేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమస్త మానవాళి అంగీకరించిన గొప్ప పద్ధతులలో కవిత్వం ఒకటని, సాహిత్యం సమాజహితాన్ని కోరుతుందన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కవి సమ్మేళనంలో 25 మంది కవులు కవితా గానం చేశారు. వారిని నిర్వహకులు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో కవులు పగడాల వెంకటయ్య, జనజ్వాల బైరోజు చంద్రశేఖర్, ఆకుల శివరాజలింగం, సందాపురం బుచ్చయ్య, మల్యాల బాలస్వామి, సత్తార్, గంధం నాగరాజు, కృష్ణయ్య, బండారు శ్రీనివాస్, శ్యాంసుందర్, కంటె నిరంజనయ్య, ప్రవీణ్‌కుమార్, అక్కల రాజేశ్, బుచ్చిబాబు, వీరాచారి, రాములుయాదవ్, గణేశ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

కవులనుస న్మానిస్తున్న సాహితీ కళా వేదిక సభ్యులు

ఆకట్టుకున్న వైజ్ఞానిక మేళా

ఆత్మకూరు, మార్చి 21: పట్టణంలోని ఎం.వీ. రామన్ పాఠశాలలో మూడు రోజులుగా కొనసాగుతున్న వైజ్ఞానిక మేళా ఆకట్టుకుంటున్నది. ఈ సందర్భంగా విద్యార్థులు శాస్త్ర సాంకేతికతతో ఏర్పాటు చేసిన ప్రదర్శనలను గురువారం పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు తిలకించారు. అనంతరం పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ శ్రీధర్‌గౌడ్, ప్రిన్సిపాల్ హన్సీ శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థులు 619 ప్రయోగాత్మక పరిశోధనాంశాలతో వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ నెలకొల్పడం హర్షనీయమన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల ప్రోత్సాహమే తనను ఈ స్థాయికి నడిపించిందన్నారు. వైజ్ఞానిక ప్రదర్శన ద్వారా విద్యార్థులు సాధించిన వండర్ బుక్ ఆఫ్ రికార్డును విద్యార్థులు, వారి తల్లి దండ్రులకు అంకితమిస్తున్నానన్నారు. కార్యక్రమంలో పాఠశాల సలహాదారుడు ఎం. రాములు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సాంస్కృతికకా ర్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థినులు

పదో తరగతి పరీక్షలు పక్కాగాని ర్వహించాలి

- గద్వాల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

అయిజ/మల్దకల్, మార్చి 21: పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు సీఎస్, డీవోలను ఆదేశించారు. గురువారం పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాన్ని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చే